News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :228 | ఖమ్మం | మంగళవారం, సెప్టెంబర్ 22, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## యూపీఐ ఛార్జీలు వద్దు

- కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి
- యూపీఐ చెల్లింపులపై ఛార్జీల నుంచి మినహాయింపు కోరిన రిటైలర్లు
- అతి తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామని ఆవేదన
- 0.4 శాతం ఎండీఆర్ విధిస్తే వ్యాపార మనుగడకే ప్రమాదమని హెచ్చరిక
- ఇప్పటికే స్మార్ట్‌ఫోన్ల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి
- ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిన మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్

## రామ మందిరంలో భారీ కుంభకోణం



- 105 సార్లు విరాళాల చోరీ
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిర్ధారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది అరెస్ట్
- సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలుకు ఏర్పాట్లు
- ట్రస్టు ఉన్నత పదవుల నుంచి చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తొలగింపు

## పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

- అక్టోబర్ 20 నుంచి భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు
- గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్
- దసరా పండగ నుంచి అమల్లోకి భారత్–కివీస్ ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తుందని వెల్లడి
- ఈ డీల్ ఇరుదేశాల ఆర్థిక భాగస్వామ్యంలో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం





## రాజకీయ జోక్యం.. పైరవీలకు తావులేదు

- ఇప్పటికే నిర్మాణం ప్రారంభిస్తే నిధుల మంజూరుకు ఆదేశం
- ఎల్3 కేటగిరీ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఎల్3లో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తే ప్రత్యేక అనుమతి
- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన

హైదరాబాద్

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో - మిగతా 3లో



## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- దీనిపై దర్యాప్తును తిరస్కరిస్తూ గతంలో మేజిస్ట్రియల్ కోర్టు ఆదేశాలు
- తాజాగా కొట్టివేస్తూ ఆదేశాలు

# సీఎం రేవంత్ రెడ్డి ఆఖరి అస్త్రం

- గులాబీ బాస్ కొత్తవ్యూహం ఏమిటి?
- ఎలాగైనా కేసీఆర్ నోరు తెరిపించాలి.. ఆయనతో వివరణ ఇప్పించాలనేదే రేవంత్ టార్గెట్
- అందుకోసం ఏ అవకాశాన్ని ఆయన వదులుకోవడం లేదంటున్నారు
- ఆ మాట కొస్తే కొత్త కొత్త పొలిటికల్ వెపన్స్‌ను బయటికి తీస్తూ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు
- ఇప్పుడు ఆయన ఫాంహౌస్ ల్యాండ్స్‌లో దళితుల భూమి ఉందంటూ ఏకంగా విచారణకు ఆదేశించారు
- కాంగ్రెస్ ఎంపీలు కేసీఆర్ ఫాంహౌస్ పరిశీలనకు వెళ్లడం మరో రాజకీయ ఎత్తుగడ అన్న టాక్ నడుస్తోంది.
- ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఇంకోవైపు విద్యుత్ కొనుగోళ్లపై విచారణ.. మరోవైపు కాళేశ్వరం దర్యాప్తు..



హైదరాబాద్

కేసీఆర్ సభకు వస్తారు. కానీ సీఎంగానే అసెంబ్లీలో అడుగు పెడుతారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పిన మాట ఇది. చిల్లర మాటలు మాట్లాడే వారి ముందుకొచ్చి తాను సభలో పాల్గొనాలా.? అంటూ గులాబీ బాస్ కూడా సభకు రాబోనని తేల్చి చెప్పేశారు. ఇన్నాళ్లు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని డిమాండ్లు చేసినా.. ఎన్ని ఎత్తులు వేసినా..ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఆఖరి అస్త్రాన్ని బయటికి తీశారన్న ప్రచారం నడుస్తోంది. ఎలాగైనా కేసీఆర్ నోరు తెరిపించాలి.. ఆయనతో వివరణ ఇప్పించాలనేదే - మిగతా 3లో



## డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం.. జపోరిఝియాపై భీకర దాడులు

- రష్యాపై 1,000కి పైగా డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్
- జపోరిఝియా నగరంపై ప్రతీకార దాడులు ప్రారంభించిన రష్యా
- నివాస భవనాలపై దాడులు జరుగుతున్నాయన్న జెలెన్‌స్కీ
- ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిందన్న డొనాల్డ్ ట్రంప్
- న్యూయార్క్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యే అవకాశం

## తక్షణమే నిధులు విడుదల చేయండి

- రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి
- "ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సింద
- ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి
- అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు"
- ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నాం
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్

భూసేకరణ, పునరావాసం-పునర్వ్యవస్థీకరణకు ఇప్పటికే విడుదల చేసిన రూ. 813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం-పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి - మిగతా 3లో



# సీఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు



- 22ఏ నిషేధిత భూముల జాబితా అంశం
- సీఎస్‌కు నోటీసులు జారీ చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ
- 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ సీఎస్‌కు నోటీసులు జారీ
- ఈ అంశంలో తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలని ఆదేశించింది.
- తమ ఆదేశాల విషయంలో తీసుకున్న చర్యలపై 4 వారాల్లో నివేదిక ఇవ్వాలి
- 22ఏ అంశంపై హైదరాబాద్‌కు చెందిన ఓ న్యాయవాది ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈమేరకు చర్యలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. తమ ఆదేశాల విషయంలో తీసుకున్న చర్యలపై 4 వారాల్లో రిపోర్టు ఇవ్వాలని స్పష్టం చేసింది. 22ఏ అంశంపై హైదరాబాద్‌కు చెందిన ఓ న్యాయవాది ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న కమిషన్ ఈమేరకు చర్యలు తీసుకుంది. 22ఏ నిషేధిత భూములతోపాటు ఇతర భూసంబంధిత సమస్యల పరిష్కారం దిశగా ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉన్నత - మిగతా 3లో



## మరో చైనా కారాదనే భారత్‌పై అమెరికా టార్గెట్!

- టారిఫ్‌లకు అసలు కారణం ఇదేనా?
- 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు
- 2001 సెప్టెంబర్‌లో ఎత్తివేసిన నాటి జార్జ్ బుష్ ప్రభుత్వం



## రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వాలని కోరిన రైతులను అరెస్ట్ చేశారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం
- బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస మనస్తత్వమంటూ తీవ్ర విమర్శ
- అరెస్ట్ చేసిన వారిని విడుదల చేసి, నీళ్లు ఇవ్వాలని డిమాండ్

3లో

# రాజకీయ జోక్యం, పైరవీలకు తావులేదు

-మొదటిపేజీ తరువాయి

పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. ఎల్3 కేటగిరీ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్షేత్ర స్థాయి సర్వేలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల విచారణలో అనర్హులుగా తేలిన వారిని అధికారులు ఎల్3 కేటగిరిలో పెట్టారు. కానీ ఒకవేళ వారు ఎల్3లో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తే ప్రత్యేక అనుమతి ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. బేస్‌మెంట్ పూర్తయి ఎల్3లో ఉంటే ఆ ఇళ్లకు ఈ పథకం కింద నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఇళ్లు మంజూరై నిర్మాణం ప్రారంభం కాని అనర్హులకు రద్దు చేస్తామని ఆయన చెప్పారు. ఎల్3 కేటగిరీలో అనర్హులకు రద్దు చేసి అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

క్యూర్(హైదరాబాద్) పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటీ శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు వచ్చేవరకు ఈ పథకం విడతల వారీగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పేదలు అయితే చాలని, ఏ పార్టీ వారు అని చూడకుండా ఇల్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఎకరా రూ.260 కోట్లు పలికే రాయదుర్గం ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్?ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో, చాలా ఖరీదైన ప్రాంతాల్లో టవర్స్ నిర్మించి ఇళ్లు ఇస్తున్నామన్న ఆయన బీఆర్‌ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పేదలను పట్టించుకోలేదని విమర్శించారు.

### రాజకీయ జోక్యం, పైరవీలకు తావులేదు

ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందని అన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా క్యూర్ ప్రాంతంలో లాటరీ ఎంపికలను బహిరంగంగా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందని గుర్తుచేశారు.

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని మంత్రి పొంగులేటి అన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, లబ్ధిదారులు తమ ఇల్లు ఎలా కడుతున్నారో చూసుకోవచ్చని, వారానికి ఒకసారి వచ్చి




నిర్మాణ పనులను పరిశీలించాలని కోరారు. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

"ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో నాకూ ఒక సొంత ఇల్లు ఉంది అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి"

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం

ఎకరా రూ.260 కోట్లు పలికే రాయదుర్గం ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్?ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. పేద ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వమని, అందుకే ఎకరా రూ.260 కోట్ల విలువైన కూడా స్థలం కేటాయించినట్లు చెప్పారు. ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. క్యూర్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఫ్లాట్స్ నిర్మించి తిరుతామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండు, ముడు, నాల్గవ విడత కింద ఇళ్లు మంజురు చేస్తామని స్పష్టం చేశారు.

"ఆ భగవంతుడి దయతో మీ కోరికల ఫలితంగా వచ్చే బోనాల పండగ నాటికి మీచేత ఇక్కడి నుంచే బోనాలు ఎత్తించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వ పక్షాన మేం చేపడతాం. ఇందిరమ్మ టవర్స్? కట్టేటప్పుడు వారానికి ఒక్కసారి మీరు వచ్చి చెక్? చేసుకోవచ్చు. ఏవైనా సమస్యలు ఉంటే ఇక్కడి అధికారులకు ఫిర్యాదు చేసే సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నాం" -పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి

### బీఆర్ఎస్‌కు మళ్లీ 2023 ఫలితాలే

అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలు పేదల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాటు పేదలను అంట రానివారుగా చూశారని ధ్వజమెత్తారు. ఈ ప్రజాప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇస్తుంటే వారు ఓర్వలేకపోతున్నారని ఘాటుగా స్పందించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం ప్రారంభవుతుందని తెలిపారు. హైదరాబాద్ రాయదుర్గంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రాయదుర్గం మల్కం చెరువు వెనుక 2.85 ఎకరాల స్థలంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ శంకుస్థాపనలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్ ఇతరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఆఖరి అస్త్రం

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ టార్గెట్ అని.. అందుకోసం ఏ అవకాశాన్ని ఆయన వదులుకోవడం లేదంటున్నారు.ఆ మాట కొస్తే కొత్త కొత్త పొలిటికల్ వెపన్స్‌ను బయటికి తీస్తూ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు ఆయన ఫాంహౌస్ ల్యాండ్స్‌లో దళితుల భూమి ఉందంటూ ఏకంగా విచారణకు ఆదేశించారు. ఆల్రెడీ ఎంక్వైరీ జరుగుతోంది. రెవెన్యూ అధికారులు ఫీల్డ్ విజిట్ కూడా చేశారు. అదంతా అడ్మినిస్ట్రేషన్ ప్రాసెస్ కాగా .. కాంగ్రెస్ ఎంపీలు కేసీఆర్ ఫాంహౌస్ పరిశీలనకు వెళ్లడం మరో రాజకీయ ఎత్తుగడ అన్న టాక్ నడుస్తోంది. ఎంపీలు వెళ్లి అక్కడ చేసేదేం లేదని..జస్ట్ మీడియాలో హైప్ కోసం..కేసీఆర్ ఆస్తులు సంపాదించారని ఎక్స్‌పోజ్ చేసే ఎజెండాలో భాగంగానే ఫాంహౌస్ పర్యటన పెట్టుకున్నారని అంటున్నారు.ప్రతీసారి వన్స్ మోర్ అంటూ కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ చేస్తూ వస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. పదేళ్ల పాలనలో తెలంగాణకు బీఆర్ఎస్ ఏం చేసిందో..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో ఏం జరిగిందో..అసెంబ్లీలో ప్రజల ముందే చర్చిద్దామంటూ ఆ మధ్య సవాల్ చేశారు రేవంత్. చర్చలో తాను ఓడిపోతే ప్రజలకు క్షమాపణ చెబుతానని..కేసీఆర్ ఓడిపోతే ఫాంహౌస్‌కే పరిమితం అవుతారా అని ఛాలెంజ్ చేసిన సందర్భాలున్నాయి. కేసీఆర్ సభకు వస్తే ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత కూడా తనదంటూ చెప్పుకొచ్చారు. ఇదంతా ఓ ఎత్తు అయితే..ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఇంకోవైపు విద్యుత్ కొనుగోళ్లపై విచారణ.. మరోవైపు కాళేశ్వరం దర్యాప్తు..ఇలా రకరకాల ఇష్యూస్‌తో కేసీఆర్ మౌనాన్ని బద్దలు కొట్టే ప్రయత్నం చేశారు సీఎం. అయినా నో కామెంట్ అంటూ సైలెంట్‌గా ఉంటూ వచ్చారు కేసీఆర్. ఫాంహౌస్‌లో నేతలతో భేటీ అయినా..పబ్లిక్ మీటింగ్‌లకు అటెండ్ అయినా..ఎక్కడా రేవంత్ పేరు తీయకుండానే ఈ ప్రభుత్వ పనితీరు బాలేదని..ప్రజలు సంతోషంగా లేరని చెప్పుకొంటూ వస్తున్నారు కేసీఆర్. దీంతో ఇన్నాళ్లు రేవంత్ వేసిన ఎత్తులేవి వర్కౌట్ కాలేదు. ప్రభుత్వం, సీఎం రేవంత్ చేసిన ఏ ఆరోపణపై కేసీఆర్ బయటికి వచ్చి రియాక్ట్ కాలేదు. ఈ నేపథ్యంలోనే రేవంత్ ఫైనల్ పంచ్ ఇచ్చేందుకు ఫాంహౌస్ ల్యాండ్స్ చుట్టూ ఎంక్వైరీ అంటూ రచ్చకు తెరలేపారని అంటున్నారు.అధికార పార్టీ నుంచి ఎన్ని విమర్శలు



వచ్చినా..రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు కేసీఆర్ను ఉద్దేశించి పర్సనల్ అటాక్ చేసినా..దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ చేసినా..గులాబీ బాస్ రియాక్ట్ అయిన దాఖలాలు లేవు. సీఎం రేవంత్ రెడ్డి పేరును కూడా ప్రస్తావించకుండా కేసీఆర్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారన్న ఒపీనియన్స్ ఉన్నాయి. సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతలు అలిగేషన్స్‌కు సమాధానం చెప్పే బాధ్యతను కేటీఆర్, హరీశ్‌రావులే తీసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి స్థాయికి తామే సరిపోతామ్..కేసీఆర్ స్పందించాల్సిన అవసరం లేదని వాళ్లిద్దరే రివర్స్ అటాక్‌కు దిగుతున్నారు.కానీ రేవంత్ టార్గెట్ ఒక్కటే. కేసీఆర్ నోరు తెరిపించాలి. తన పేరు ప్రస్తావించి మాట్లాడే పరిస్థితి తీసుకురావాలి. అన్నింటికి మించి రేవంత్ వర్సెస్ కేసీఆర్ అన్నట్లుగానే తెలంగాణ పొలిటికల్ సినారియోలో డైలాగ్ వార్ కొనసాగాలనేది రేవంత్ మాస్టర్ ప్లాన్ అంటున్నారు. అందుకే సందర్భం దొరికిన ప్రతీసారి కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్నారని అంటున్నారు. సరిగ్గా ఎన్నికలకు ఏడాది ముందు కేసీఆర్ రంగంలోకి దిగాలని..అదే తమ ఎన్నికల అస్త్రమని బీఆర్ఎస్ భావిస్తోంది. అదే జరిగితే ఎన్నికల్లో కేసీఆర్‌కు సానుభూతి వచ్చే అవకాశం ఉంటుందని.. ఆలోపే కేసీఆర్ నోరు తెరిపించాలని రేవంత్ ప్లాన్ అని అంటున్నారు. దీంతో ఈ ఇద్దరి పోరాటం.. రసవత్తరంగా మారుతోంది.మరి ఈ సారి రేవంత్ వేసిన ల్యాండ్ ఎంక్వైరీపై కేసీఆర్ స్పందిస్తారా.? రేవంత్ ఫైనల్ పంచ్‌కు కేసీఆర్ మౌనం వీడుతారా.? ఇప్పటివరకు అనుసరిస్తున్న వ్యూహాన్నే కొనసాగిస్తారా.? ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది. ఒకవేళ కేసీఆర్ స్పందిస్తే..కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య రాజకీయ సమరం కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది. స్పందించకపోతే..బ్లేమ్ గేమ్ వెపన్‌గా మలుచు కునేందుకు హస్తం పార్టీ రెడీ అవుతోంది. రేవంత్ లేవనెత్తిన ఈ ల్యాండ్ లడాయి ఎటు టర్న్ తీసుకుంటుందో చూడాలి మరి.

# సుప్రీం కోర్టుకు దానం నాగేందర్

## భయం వెనుక కథేంటీ

**హైదరాబాద్ :** పార్టీ ఫిరాయింపు ఆరోపణలతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని.. తాను ఫైటర్ నని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని అన్నారు. అంతలోనే ఏం జరిగిందో కానీ, మరుసటి రోజే తనకు న్యాయం చేయాలంటూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. డైరీ నంబరు 58219/2026తో పిటిషన్ దాఖలు చేసిన ఆయన, ఇందులో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ప్రతివాదిగా చేర్చారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పేరా 2(1)(ఎ), ఆర్టికల్ 191(2) కింద తనను అనర్హుడిగా ప్రకటించడం చట్టవిరుద్ధమని దానం నాగేందర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఎమ్మెల్యేల అనర్హత అంశంలో అసెంబ్లీ స్పీకర్ తీసుకునే నిర్ణయాలను కోర్టులు సమీక్షించడానికి వీలులేదని దానం నాగేందర్ ప్రధాన వాదన. ఒకవేళ సభ లోపల సభ్యుడి (ఎమ్మెల్యే) వ్యవహార శైలి ఆధారంగానే స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీ వెలుపల సభ్యుడి ప్రవర్తన లేదా ఇతర పార్టీ తరఫున పోటీ చేశారనే ఫిర్యాదులు స్పీకర్ పరిధిలోకి రావన్నారు. ఈ విషయంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయమని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఆర్టికల్ 226 కింద హైకోర్టు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవడం సరికాదని తన పిటిషన్‌లో ప్రస్తావించారు.తాను బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని, అలాగే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. కేవలం మెడలో మూడరంగుల కండువా వేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌లో చేరినట్లు భావించకూడదన్నారు. కాగా, ఈ పిటిషన్‌పై తమ వాదనలు విన్నాకే తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిలు సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. తన పిటిషన్‌ను సాధ్యమైనంత త్వరగా మెన్షన్ చేసి అత్యవసర విచారణ కోరాలని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు కోరారు.హైకోర్టు తీర్పుపై తొలుత ఉపఎన్నికకే తాను సిద్ధమని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానన్న దానం నాగేందర్, అంతలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇటీవల ఇళ్ల లబ్ధిదారుల లక్కీ డ్రా ఎమ్మెల్యే లేకుండానే చేయడం, తమకు సరిగ్గా విలువ ఇవ్వడం లేదని.. అదే సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు అయితే అధికారులు ఉ×చ్చ పోసుకుంటున్నారని అసెంబ్లీలో వ్యాఖ్యానించడం తెలిసిందే.

# తక్షణమే నిధులు విడుదల చేయండి

-మొదటిపేజీ తరువాయి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్‌నాయుడు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం-పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ.3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించగా, ప్రభుత్వం రూ.2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న రూ.813 కోట్లలో రూ.502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ.311 కోట్లు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు.

ఈ పరిస్థితిపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు విడుదలైన తరువాత అవి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు చేరాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని రైతులతో సంప్రదింపులు జరపడంతోపాటు అవార్డుల ప్రక్రియను పూర్తి చేసి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. "ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సిందే. ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి. అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.

సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ అనుమతులకు సంబంధించిన అవసరాల కోసం 2026లో రూ.6 వేల కోట్లు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నట్లు తెలిపారు.

### రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి

భూములు కోల్పోతున్న రైతుల పట్ల అధికారులు న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. అవార్డులు జారీ చేసి, చెల్లింపులకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తరువాతే టోకెన్లు సమర్పించాలని స్పష్టం చేశారు."రైతుల భూములను తీసుకునే విషయంలో ప్రభుత్వం అన్యాయం చేయాలని కోరుకోవడం లేదు. చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత ప్రక్రియకు లోబడి సాధ్యమైనంత వరకు మార్కెట్ ధరలకు దగ్గరగా పరిహారం అందించాలి" అని మంత్రి పేర్కొన్నారు.

అవార్డు ప్రకటించిన తరువాత కూడా పరిహారం చెల్లింపులు ఆలస్యమైన కేసుల్లో నిబంధనల ప్రకారం రైతులకు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాల కారణంగా నిలిచిపోయిన భూసేకరణ కేసులన్నింటినీ ప్రత్యేకంగా నమోదు చేసి, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### జిల్లాలవారీగా సమస్యలపై సమీక్ష

నల్గొండ, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, హనుమకొండ తదితర జిల్లాల్లో భూసేకరణకు ఎదురవుతున్న సమస్యలను మంత్రి జిల్లాలవారీగా సమీక్షించారు.నల్గొండ జిల్లాలోని చింతపల్లి రిజర్వాయర్, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయసముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో జాప్యంపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పూర్తయిన తరువాత దాని ప్రయోజనాలు రైతులకు అందాలంటే పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూసేకరణను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

"ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పూర్తయినా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తికాకపోతే పెట్టిన పెట్టుబడికి ఆశించిన ప్రయోజనం దక్కదు" అని మంత్రి హెచ్చరించారు.భూసేకరణ ప్రక్రియలో రెండు, మూడు వారాల సమయాన్ని సాధారణ పరిపాలనా జాప్యంగా భావించవద్దని కలెక్టర్లకు సూచించారు. ప్రతి దశకు నిర్దిష్ట గడువు పెట్టుకొని సాధ్యమైనంత తక్కువ సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనేక సాగునీటి ప్రాజెక్టుల ప్రధాన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, పంపిణీ కాలువలు, అనుసంధాన పనులు, కొద్దిపాటి భూసేకరణ పెండింగ్‌లో ఉండటంతోనే వాటి ఫలాలు రైతులకు అందడం లేదని మంత్రి తెలిపారు. అందువల్ల భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని స్పష్టం చేశారు.

# రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాల్సింది పోయి, బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, వందలాది మంది రైతులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అరెస్టులకు పాల్పడుతున్నారని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు ప్రయత్నించిన రైతులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీగా పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలను, రైతులను వెంటనే విడుదల చేసి, జూరాల ఆయకట్టుకు తక్షణమే సాగునీరు అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సీఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

స్థాయి కమిటీకి సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను ఛైర్మన్‌గా నియామకం చేసింది. న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్?గాంధీ హనుమంతు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.



### న్యాయపరమైన వివాదాలు, కంప్యూటరైజేషన్ సమస్యలు

నిషేధిత భూముల జాబితాలో ఇళ్లు, అపార్ట్‌మెంట్లను చేర్చడం హైదరాబాద్?తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివాదానికి దారితీసింది. ఈ ఆందోళనకు ప్రధాన కారణాలుగా న్యాయపరమైన వివాదాలు, కంప్యూటరైజేషన్ ప్రక్రియలో జరిగిన లోపాలను రెవెన్యూ అధికారులు గుర్తించారు. ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చడంపై సుమారు చాలా మేరకు దరఖాస్తులు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి.

### కంప్యూటరైజేషన్ ప్రక్రియలో పొరపాటు

ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లకు సమీపంలో ఉన్న భూములకు బైనంబర్లు ఉన్నాయని అధికారులు చెబుతుండగా, ఆ ఆస్తులు ప్రైవేట్ అని పేర్కొంటూ యజమానులు పెద్ద ఎత్తున కోర్టులను ఆశ్రయించారు. గత డిసెంబర్‌లో జిల్లా కలెక్టర్లు నిషేధిత భూముల జాబితాను ప్రభుత్వానికి సమర్పించినప్పుడు, ఆస్తులను ూా, దీ, జ, ఙ , జు అనే వర్గాలుగా విభజించారు. అయితే కంప్యూటరైజేషన్ ప్రక్రియలో సంబంధిత సర్వే నంబర్ల ప్రస్తుత స్థితిని పర్యవేక్షించకుండా, సరిచూసుకోకుండానే రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్ నుంచి వివరాలను నేరుగా ఆన్?లైన్?లో అప్‌లోడ్ చేశారు. దీంతో అవి నిషేధిత జాబితాలోకి చేరాయి. వాటిని విక్రయించి రిజిస్ట్రేషన్? చేయాలనే దగ్గర 22ఏ సమస్య బయటపడింది. దీంతో చాలా మంది అయోమయంలో పడ్డారు. ఈ సమస్యపై స్పందించిన ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడిస్తూ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## వీదీమీ సీటు సాధించిన గోదా శ్రావ్యకు సన్మానం

**వైద్య విద్యలో సీటుతో తిరుమలాపురం కి గర్వకారణం.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తిరుమలాపురం గ్రామానికి చెందిన గోదా శ్రావ్య మహబూబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల లో ఎంబీబీఎస్ సీటు లభించింది. ఎంబీబీఎస్ సీటు సాధించిన గోదా శ్రావ్యను సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తో పాటు ప్రభుత్వ ఉపాద్యాయులు, గ్రామస్తులు శాలువ కప్పి సన్మానించారు. తిరుమలాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసింది. అనంతరం వైరా బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి, హైద్రాబాద్ లో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఈ సందర్భంగా ఎంబీబీఎస్ సీటు సాధించిన గోదా శ్రావ్యను సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తో పాటు ప్రభుత్వ ఉపాద్యాయులు, గ్రామస్తులు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ.. వీదీమీ సీటు సాధించడం పట్ల వ్యక్తం చేస్తూ శ్రావ్య కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించడం గ్రామానికే గర్వకారణమన్నారు.

"పట్టుదలతో కష్టపడి చదివితే గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని శ్రావ్య నిరూపించిందన్నారు. తిరుమలాపురం గ్రామంలోని ఇతర విద్యార్థులకు శ్రావ్య స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ఆమె మంచి వైద్యురాలిగా రాణించి పేద గ్రామీణ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.శ్రావ్య ఎంబీబీఎస్ సీటు సాధించడం వెనుక ఆమె తల్లిదండ్రులు గోదా ఎంకన్న--లక్ష్మీ దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం స్వాతి, గోగుల నరసింహారావు, పశువైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, గోపాలమిత్ర సూపర్వైజర్ రాగిణి, గోపాలమిత్రలు నాదెళ్ల శౌరి, జీఎంసీ రాము, ఉపాధ్యాయులు పీతం, అంగన్వాడీ టీచర్ నాగ సీతారత్నం, వార్డు సభ్యుడు దారెల్లి సురేష్, గోద రామారావు, బండి సైదులు, బండి గోపీనాథ్, మడిపల్లి రామకృష్ణ, గోద ప్రసాద్, మరీదు మధు, భూపతిరావు, రామ్ లక్ష్మణ్, చంద్రరావు, కోటయ్య, సువర్ణకంటి శీను, వెంకమ్మ, బెల్లంకొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపురంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరం.

**పశువుల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన.. గేదెలకు ఆరోగ్య, గర్భ నిర్ధారణ పరీక్షలు.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో గోపాలమిత్ర ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కొబ్బరికాయ కొట్టి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశుపోషక రైతులు తీసుకువచ్చిన గేదెలు, ఇతర పశువులకు పశువైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గేదెలకు గర్భ నిర్ధారణ పరీక్షలు కూడా చేపట్టారు.పశువుల్లో సాధారణంగా వచ్చే గాలికుంటు వ్యాధి (ఖీవీణ), గొంతువాపు (నూ), జబ్బువాపు (దీు) వంటి వ్యాధుల నివారణకు సకాలంలో టీకాలు వేయించడం ఎంతో ముఖ్యమని వైద్య సిబ్బంది రైతులకు వివరించారు. పశువుల్లో జ్వరం, మేత తినకపోవడం, నీరసం, కాళ్లు--నోటిలో పుండ్లు, శ్వాస సంబంధిత ఇబ్బందులు వంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు.గర్భం దాల్చిన గేదెలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వాటికి సమతుల్యమైన పశుగ్రాసం, అవసరమైన పోషకాహారం, ఖనిజ లవణాలు, పరిశుభ్రమైన తాగునీరు అందించాలని వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. పశువుల కొట్టాలను పరిశుభ్రంగా ఉంచడం, పేడను ఎప్పటికప్పుడు తొలగించడం, ఈగలు--దోమలు వంటి వ్యాధికారక కీటకాలు పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.అలాగే కొత్తగా కొనుగోలు చేసిన పశువులను వెంటనే ఇతర పశువులతో కలపకుండా కొంతకాలం వేరుగా ఉంచి, అవసరమైన వైద్య పరీక్షలు చేయించిన అనంతరం మందలో కలపాలని సూచించారు. పశువులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యమే రైతు కుటుంబాల ఆర్థిక భద్రతకు ముఖ్య ఆధారమని అన్నారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వం మరియు గోపాలమిత్రల ద్వారా అందిస్తున్న పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి పశువైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా పశుపోషక రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, గోగుల నరసింహారావు, పశువైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, గోపాలమిత్ర సూపర్వైజర్ రాగిణి, గోపాలమిత్ర గ్రామీణ వైద్యులు నాదెళ్ల శౌరి, గోపాలమిత్ర జీఎంసీ రాము, పశుపోషక రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం.

**ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెసరు రమేష్.**



**సీకే న్యూస్ సెప్టెంబర్ 21 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలో ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పెసరు రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ,స్టేషన్ఘన్పూర్ మాజీ ఉప ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎనుగాల వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రపు ప్రసాద్ హాజరై కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేసినారు.తదనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అమరవీరుల స్తూపం వరకు పటాసులు కాలుస్తూ ర్యాలీ నిర్వహించినారు.ధర్మసాగర్ లోని సుస్మిత గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సభలో పాల్గొన్నారు.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎనుగాల వెంకటరామిరెడ్డి నూతనంగా జిల్లా నాయకులను, గ్రామా నాయకుల అధ్యక్షులను, శాలువతో సన్మానించినారు.తదనంతరం హన్మకొండ జిల్లా ఎనుగాల వెంకటరామిరెడ్డి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ధర్మ సార్ మండలంలో ఉన్న మీరు ఆయా పదవులను అందుకున్నారు, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఏ ఒక్కరూ పార్టీలైను దాటి వెళ్ళకూడదు, గ్రామంలోని, మండలంలోని ,జిల్లాలోని కార్యకర్తలకు ఆదర్శంగా నిలవాలని మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, మన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి రెండున్నర మూడు సంవత్సరములు అవుతుంది కార్యకర్తలు మీరు ఏమైనా డబ్బు సంపాదించుకున్నార లేదు, మీరందరూ పేదరికంలో ఇదివరకు ఉన్నట్లే ఉన్నారు, కానీ బి ఆర్ఎస్ పార్టీ వాళ్లు గత పది సంవత్సరముల నుండి పరిపాలన చేసినారు, ఎన్నో అక్రమాస్తులు కోట్లల్లో సంపాదించుకున్నారు, ఆ బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కూడా చిన్నా, చితక వాళ్లు అందరూ డబ్బు సంపాదించుకున్నారు, కానీ మన కాంగ్రెస్ పార్టీలో ఎంపీగా గెలిచి అటువంటి అవినీతి పనులు చేయలేదు, నీతిగా, నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళుతున్నాను, నా ఎంపీ కోట కింద కేంద్ర ప్రభుత్వం 1400 కోట్లు 70 లక్షలు ఇచ్చినారు.నేను వాటిని ఇప్పటివరకు 12 కోట్ల వరకు స్టేషన్ ఘన్పూర్ కోసం, వివిధ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఖర్చు పెట్టినాను, మిగిలిన రెండు కోట్ల 70 లక్షలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నా వద్దకు వచ్చి మా ఊరికి నిధులు అవసరం ఉన్నది అని నన్ను అడిగితే తప్పకుండా నేను సహాయం చేస్తాను , స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి నేను3.3కోట్లు ఇవ్వడమైనది అన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన ఆలోచనల విధానం బడుగు బలహీన వర్గాలను ఎదగకుండా చేయాలి అనేది ఆయన దృఢ సంకల్పం ,ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను క్రిస్టియన్లను చిన్నచూపు చూస్తూ వారు కొత్త కొత్త జీవోలను ప్రవేశపెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, మనకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన బహుమానం భారత రాజ్యాంగ రిజర్వేషన్ నరేంద్ర మోడీకి ఇష్టం లేదు, ఎందుకంటే దళిత బిడ్డలు మాకంటే ఎక్కువగా ఎదుగుతారని, కులాల పేరుతో, మతాల పేరుతో, విద్వేషాలు రెచ్చగొడుతూ, ఉన్నాడు.భారత రాజ్యాంగం రిజర్వేషన్ ఇచ్చింది కాబట్టి నేను ఎమ్మెల్యేగా అయ్యాను,ఎంపీ గా డాక్టర్ కడియం కావ్య అయినది.రాబోయే 2029 సంవత్సరంలో ఎలక్షన్లను మనం ఒక సవాలుగా తీసుకొని కేంద్రంలో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని చూడాలి, ఇప్పటికే నరేంద్ర మోడీ మూడుసార్లు ప్రధానమంత్రి అయినాడు, నాలుగోసారి కూడా కావాలనే ఉద్దేశంతో ఉన్నాడు, ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ గమనించాలి ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటి నుండే ఒక సైనికుడిలా పల్లెల నుండి, పట్టణాల వరకు, కష్టపడి పార్టీని బ్రతికించుకోవాలి, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టాలని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అనేకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఉన్నది కార్యకర్తలు అందరూ ఈ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియపరచాలి, మన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం కోసం నేను ఎంతో కష్టపడుతున్నాను. మీరు కూడా కష్టపడండి తర్వాత ప్రతి కార్యకర్తను సుఖంగా చూసుకుంటాను ,మళ్లీ 2029లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ సీఎం గా రేవంత్ రెడ్డిని చూడాలని ఆ దిశగా మనమందరము ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ రాజు గారి రఘు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు పార్టీ మహిళా అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు ,పార్టీ ముఖ్య కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కీర్తి వెంకటేశం కుటుంబానికి బీజేపీ నాయకుల ఆర్థిక సహాయం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 21.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమవారం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్, బీజేపీ కార్యకర్త కీర్తి వెంకటేశం దశదినకర్మ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వలిగొండ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి వెంకటేశం కుటుంబానికి రూ.32 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని బీజేపీ నాయకులు భరోసా ఇచ్చారు.ఆర్థికంగా సహకరించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి, మండల నాయకులు మురళీధర్ రెడ్డి, మల్లారెడ్డి, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.కిసాన్ మోర్చా నాయకులు బంధారపు రాములు, రామచంద్రు, శ్యామల అనిల్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.అలాగే పాండు, కొండల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శివకొంతం తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కీర్తి వెంకటేశం మృతి పట్ల నాయకులు సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని పడమటి వారి గూడెం బూత్ అధ్యక్షులు పాటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయయత్నం కేసులో నలుగురు నిందితుల అరెస్ట్



**సీకే న్యూస్ సెప్టెంబర్ 21 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిపేట గ్రామ శివారులో, వేలేరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మూరావత్ లక్ష్మణ్ నాయక్ పై హత్యాయయత్నానికి పాల్పడిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియాకు విడుదల చేశారు.(పాత కక్షలు , రాజకీయ విభేదాల నేపథ్యంలో పథకం ప్రకారం ఇనుప రాడ్డుతో దాడి చేసి హత్య చేయడానికి యత్నించడం వేలేరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూరావత్ లక్ష్మణ్ నాయక్ పై రాజకీయ ఎదుగుదల, పార్టీ పదవులు మరియు ఎస్సీ, ఎస్టీ కేసు విషయాల పట్ల పగ పెంచుకున్న ప్రధాన నిందితుడు ఎండి. సద్దాం హుస్సేన్ అతడిని అడ్డు తొలగించుకోవాలని పథకం పన్నాడు. ఇందులో భాగంగా బైరి అనిల్, అందె కృపాసాగర్, కురసపల్లి హరీష్‌లతో కలిసి లక్ష్మణ్ నాయక్‌పై హత్యాయయత్నానికి కుట్ర పన్నారు.

పథకం ప్రకారం, సెప్టెంబర్ 17న హనుమకొండ నుండి ద్విచక్ర వాహనంపై వేలేరుకు వస్తున్న లక్ష్మణ్ నాయక్‌ను సాయిపేట శివారులో కాపుకాచి మోటర్ సైకిల్ పై వెంబడించి వెనుకనుండి తలపై ఇనుప రాడ్డుతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. బాధితుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో సి ఆర్ నెంబర్. 249/2026, యు/ సి 109 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అరెస్ట్ చేయబడిన నిందితులు: ూ1 – ఎండి. సద్దాం హుస్సేన్ (36), తండ్రి: రాజ్ మహమ్మద్, వృత్తి: వ్యాపారం, ఆర్/ ఓ వేలేరు గ్రామం , మండలం, హన్మకొండ జిల్లా. ూ2 – బైరి అనిల్ (36), తండ్రి: మొగిలి, వృత్తి: చికెన్ షాప్, ఆర్/ ఓ వేలేరు గ్రామం , మండలం, హన్మకొండ జిల్లా. ూ3 – అందె కృపాసాగర్ (27), తండ్రి: విద్యసాగర్, వృత్తి: పెయింటింగ్ పనులు, ఆర్/ ఓ ఉప్పరపల్లి, వేలేరు శివారు, హన్మకొండ జిల్లా.

ూ4 – కురసపల్లి హరీష్ (22), తండ్రి: ఎల్లయ్య, వృత్తి: సెంట్రింగ్ పనులు, ఆర్/ ఓ ఉప్పరపల్లి వేలేరు శివారు, హన్మకొండ జిల్లా.పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి నిందితులు నలుగురిని ఈరోజు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన ఆధారాలను సేకరించడం జరిగింది. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి,

**సర్పంచ్ మద్దెల వనజ స్వామి.**




**సెప్టెంబర్ 21 (సీ కే న్యూస్) చేగుంట**:దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లీ గ్రామంలో చేయూత పథకం కింద పింఛను గెజిటెడ్ వెరిఫికేషన్ ను సర్పంచ్ మద్దెల వనజ స్వామి అధ్యక్షతన గెజిటెడ్ అధికారి ఏఈ (ఆర్ డబ్ల్యు ఎస్) అభినవ్ తనికి చేసి పింఛను లబ్ధిదారులను పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి పంచాయతీ కార్యదర్శి మల్లేశం నర్రా శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొనారు

## టిజేజేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గుగులోత్ భావుసింగ్ నాయక్

**| ఏకగ్రీవంగా నియామకం.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి**




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ సెప్టెంబర్ 21 2026:**: తెలంగాణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ (ుజీజీూజ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గార్లఒడ్డుకు చెందిన గుగులోత్ భావుసింగ్ నాయక్ నియమితులయ్యారు. ఆయనను ుజీజీూజ రాష్ట్ర అధ్యక్షుడు తొంగరి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా నియమించారు.ఈ సందర్భంగా గుగులోత్ భావుసింగ్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. తనపై రాష్ట్ర కమిటీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ుజీజీూజను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని గుగులోత్ భావుసింగ్ నాయక్ పేర్కొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక
మంగళవారం | తెలంగాణ
14 సెప్టెంబర్ 2026
cknews7484@gmail.com

Follow: @cknews

# దళిత బంధు పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలి...



- చింతకాని ఎంపీడీవోకు దళిత బంధు ఐక్య కార్యాచరణ కమిటీ వినతి...
- ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి.. పెండింగ్ నిధులు విడుదల చేయాలి!..

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** గత ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకం పెండింగ్ నిధులను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే విడుదల చేయాలని దళిత బంధు ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కి వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా కమిటీ నాయకులు దారేల్లి రమేష్ మాట్లాడుతూ.. గతంలో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాగులవంచ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో దళిత బంధుకు సంబంధించిన బాండ్లను అందజేసి, మిగతా వారందరికీ కూడా పూర్తి స్థాయిలో పథకాన్ని వర్తింపజేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.అయితే, నాగులవంచ గ్రామంలోనూ, మండలంలోని ఇతర గ్రామాల్లోనూ ఇప్పటివరకు చాలామంది లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో నిధులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధిర నియోజకవర్గం అనేది ఎస్సీ రిజ్వరుడు నియోజకవర్గం కానీ ఇక్కడ ఎస్సీలకు అన్యాయం జరుగుతుంది, ఎస్సీలకు వచ్చే ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు,అన్నారు దళిత బంధు పథకం ద్వారా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో లబ్ధి పొందని వారిని వెంటనే గుర్తించి, వారికి మిగిలిన నిధులను జమ చేయాలి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి రెండేళు గడుస్తున్న ఇంతవరకు అమలు కాలేదు అన్నారు,ఆ హామీని వెంటనే అమలు చేయాలి. లేకుంటే భవిష్యత్ కార్యాచరణ చేపడతామని అన్నారు.

?కార్యక్రమంలోబహుజన్ సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గం ఇంచార్జి దారేల్లి రమేష్, స్వేరో మధుర నియోజకవర్గం ఇన్చార్జి శ్యామ్, టిఆర్ఎస్ మండల నాయకులు దర్శి బాలకృష్ణ, అంబేద్కర్ స్వచ్ఛంద కమిటీ నాయకులు చిట్టి పోగు నాగరాజు, తిరుమలాపురం సర్పంచి చాపల మడుగు వీరబాబు, టిఆర్ఎస్ మండల నాయకులు ఐతం ఆదినారాయణ, నమవరం మాజీ సర్పంచ్ తిరుపతి కొండల్ రావు, మిర్యాల శ్రీనివాసరావు, నరపోగు నాగేంద్ర బాబు చింతకాని మండల దళిత బంధు , బాధితులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవం



**సికె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా.టేకులపల్లి మండలం మూడ్ తండా గ్రామంలో మూడ్ మాలతీ గోపి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు తెలిపారు.ఈ సందర్భంగా మాలతీ గోపి దంపతులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోరం సురేందర్ గారు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇల్లు ప్రతి కుటుంబం సొంతింటి కలప్రజా సంక్షేమమే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయం.

# సీతంపేటలో క్రిస్టల్ సీసీహెచ్ 369 పత్తి రకంపై క్షేత్ర ప్రదర్శన

- పూత, పత్తి కాయల దిగుబడిపై రైతులకు అవగాహన




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**సీతంపేట, సెప్టెంబర్ 21: సీతంపేట గ్రామానికి చెందిన రైతు నెల్లూరి శేషగిరిరావు పొలంలో క్రిస్టల్ కంపెనీకి చెందిన క్రిస్టల్ సీసీహెచ్ 369 పత్తి రకంపై సోమవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పత్తి పంటలో పూత, పత్తి కాయల దిగుబడి తదితర అంశాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు.ఈ సందర్భంగా ఖమ్మం క్రిస్టల్ కంపెనీ టెరిటరీ బిజినెస్ మేనేజర్ ( టిబిఎం) సచిన్ సింగ్ రైతు నెల్లూరి శేషగిరిరావును శాలువాతో సన్మానించి, బహుమతిని అందజేశారు.క్షేత్ర ప్రదర్శనలో క్రిస్టల్ కంపెనీ ఫీల్డ్ సిబ్బంది వడ్డెబోయిన కృష్ణ, కరణం తిరుమలరావు, కార్తీక్ రెడ్డితో పాటు పరిసర గ్రామాలకు చెందిన రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని పత్తి క్షేత్రాన్ని పరిశీలించారు.

# కొంగర రమేష్ గారు ఆకస్మిక మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**సూరంశెట్టి కిషోర్**

**మధిర సెప్టెంబర్ 21(సికె న్యూస్)ప్రతినిధి:**మధిర మండలం మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్ ఈరోజు విద్యుత్ షాక్ కు గురై ఆకస్మిక మృతి చెందగా వారి యొక్క భౌతిక ఖాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ లు

ఈ సందర్భంగా సూరశీ శెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడిన వ్యక్తి కొంగర రమేష్ గారు అని గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చాలా చురుకుగా పాల్గొనే మంచి నాయకత్వ లక్షణాలున్న కార్యకర్త అని అటువంటి వ్యక్తి నీ కోల్పోవడం దురదృష్టకరమని ఇది కాంగ్రెస్ పార్టీకి తీర్చని లోటని ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానని అలాగే వారి ఆత్మ కు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు కరివేద శ్రీకాంత్ మట్టూరి దుర్గ శ్రీనివాస్, సాకి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని ఘన నివాళి అర్పించినారు ఈ సందర్భంగా సూరశీ శెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడిన వ్యక్తి కొంగర రమేష్ గారు అని గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చాలా చురుకుగా పాల్గొనే మంచి నాయకత్వ లక్షణాలున్న కార్యకర్త అని అటువంటి వ్యక్తి నీ కోల్పోవడం దురదృష్టకరమని ఇది కాంగ్రెస్ పార్టీకి తీర్చని లోటని ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానని అలాగే వారి ఆత్మ కు శాంతి కలగాలని ఆ భగవంతున్నిబి కోరుకుంటున్నానని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు కరివేద శ్రీకాంత్ మట్టూరి దుర్గ శ్రీనివాస్, సాకి దుర్గాప్రసాద్ మోరబోయిన కిషోర్ తదితరులు పాల్గొని ఘన నివాళి అర్పించినారు

# బిజెపి తెలంగాణ రాష్ట్ర టీచర్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా డా.నెల్లూరీ బెనర్జీ నియామకం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** నియామకం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర టీచర్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఖమ్మం జిల్లాకు చెందిన ఖమ్మం పట్టణానికి చెందిన విద్యావేత్త రాజనీతి శాస్త్ర ఉపాధ్యాయుడు డా.నెల్లూరీ బెనర్జీని రాష్ట్ర టీచర్స్ సెల్ కన్వీనర్ కొంజెర్ల శ్రీనివాస్ నియమించడం జరిగింది.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం కోసం కృషి చేస్తానని డాక్టర్ నెల్లూరు బెనర్జీ తెలియజేశారు.. ఈ నియామకం పట్ల విద్యావేత్త ఎన్నో సంవత్సరాలు భారతీయ జనతా పార్టీ లో ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, యువ మోర్చా లో పనిచేసిన గతంలో ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేసిన డాక్టర్ నెల్లూరీ బెనర్జీని నియమించినందుకు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా కార్యవర్గం శు భాకాంక్షలు తెలియజేశారు...

# నేతకానీ కాలనీలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం








**సెప్టెంబర్ 21 సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి: దుర్గం మురళి :**మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కోమట్లగూడెం నేతకానీ కాలనీలో శివాజీ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గాందెర్ల వెంకన్న బి లక్ష్మి (పశాంత్ --పల్లవి కుటుంబ సభ్యులు గణేష్ మహారాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గణేష్ మండపం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గణేష్ మహారాజుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు.

అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గాందెర్ల వెంకన్న - లక్ష్మి (పశాంత్ పల్లవి బంధుమిత్రులు, స్నేహితులు కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణలో సహకరించారు.మహిళలు సైతం అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ మహారాజును దర్శించుకున్నారు.శివాజీ యూత్ కమిటీ సభ్యులు కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహంగా కొనసాగింది.ఈ కార్యక్రమం ద్వారా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి



**మధిర సెప్టెంబర్ 21(సికె న్యూస్)ప్రతినిధి.**ఇల్లూరు గ్రామంలో మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి ఆశీస్సులు, సహకారంతో ఈరోజు ఇల్లూరు గ్రామంలో రూ.4 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి మాట్లాడుతూ శ్రీమతి రేణుకా చౌదరి సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. సీసీ రోడ్లు, లైటింగ్ మరియు తాగునీటి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రామ కృష్ణాపురం లో డీజే సీజ్ కేసు నమోదు.

**గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో ప్రజలకు సూచనలు చేసిన ఎస్ ఐ జి నరేష్.**




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** సెప్టెంబర్ 21చింతకాని: మండల పరిధిలోని రామ కృష్ణాపురం గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డీజే సౌండ్‌ను చింతకాని పోలీసులు సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా డీజే సౌండ్స్‌కు ప్రభుత్వం నుంచి అనుమతులు లేవని, అనుమతులు లేకుండా డీజే నిర్వహించడం చట్టవిరుద్ధమని చింతకాని సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ తెలిపారు.వినాయక విగ్రహాల వద్ద బాణా సంచా కాల్చడం నిషేధం అని ఆయన తెలిపారు.ఉత్సవాల సమయంలో యువత జాగ్రత్తలు పాటించాలని,ఊరేగింపు జరిగే సమయంలో చిన్న పిల్లలు,మహిళల పట్ల జాగ్రత్తగా ఉంటూ వారికి రక్షణ కల్పించాలని,మద్యం సేవించి సంబరాల్లో పాల్గొని ఎదువటి వారిపై దాడి చేయడం మరియు పాత రాజకీయ గొడవలను రెచ్చ గొట్టే ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు యువత దూరంగా ఉండాలని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రథసారథి గుండు రామంజిగౌడ్**

**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న రాయినిగూడెంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రామాంజి గౌడ్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాయినిగూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించాము ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులు ఆప్యాయంగా అన్న ప్రసాదం అందించడం జరిగింది అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలకు యువతకు భక్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు అన్నదానం మహాదానం సేవే పరమార్ధం గణపతి బప్పా మోరియాఈ కార్యక్రమానికి గౌరవ సలహాదారులుగా ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు గుండెపంగి శ్రీనివాస్ పిడమర్తి వీరస్వామి వంట మాస్టర్ లైన్మెన్ పిడమర్తి వెంకటేశ్వర్లు పిడమర్తి వెంకటనారాయణ ఉత్సవ కమిటీ సభ్యులు నెంబర్ పిడమర్తి ఈశ్వరమ్మ కోటేశ్వరి నాగమణి స్వాతి సంధ్య వీర కుమారి కవిత కుమారి ఈరమ్మ ధనమ్మ సబితా పిడమర్తి విజయ్ రాకేష్ నాని నాగేంద్రబాబు సతీష్ చిన్న వీరస్వామి ప్రణయ్ జ్ఞానేశ్వర్ పిఎస్టి వీరస్వామి రాకేష్ జనార్దన్ సైదులు ఉల్వాల్పురి వీరస్వామి అశోక్ జస్వంత్ రిత్విక్ రాకేష్ శ్రీకాంత్ గోపి తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్




**సికె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి :**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,మెదక్ జిల్లా శాఖ నిర్వహణ కమిటీకి ఎన్నికలు 04-10-2026న నిర్వహించనున్నట్లు లిఎన్నికల అధికారి, మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
అదే విధంగా తుది సభ్యుల జాబితాను కూడా ప్రచురించడం జరిగిందన్నారు.
మెదక్ జిల్లా శాఖకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులందరికీ ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివరాలను వెల్లడించారు.

**ఎన్నికల కార్యక్రమం:**

24-09-2026: ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహణ కమిటీ సభ్యుల పదవులకు నామినేషన్ల స్వీకరణ.
స్థలం: రెవెన్యూ డివిజనల్ కార్యాలయం,మెదక్ డివిజన్ ఌ జిల్లా.
25-09-2026: ఉదయం 10.00 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రచురణ.
స్థలం: రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, మెదక్ డివిజన్ ఌ జిల్లా.
26-09-2026: ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, తుది నామినేషన్ల జాబితా ప్రచురణ, గుర్తుల కేటాయింపు.
స్థలం: రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, మెదక్ డివిజన్ ఌ మెదక్ జిల్లా.
04-10-2026: అవసరమైన పక్షంలో ఎన్నికలు నిర్వహించబడతాయి.
ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.
పోలింగ్ కేంద్రం: రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, మెదక్ డివిజన్ ఌమెదక్ జిల్లా
అదే రోజు సాయంత్రం 4.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు. ఫలితాల ప్రకటన అనంతరం ఆఫీస్ బేరర్ల ఎన్నికలు నిర్వహిస్తారు.
నామినేషన్ ఫీజుగా రూ.10,000/- (పది వేల రూపాయలు) తిరిగి చెల్లించబడని రుసుము చెల్లించాల్సి ఉంటుంది.
నామినేషన్ ఫారాలను ఎన్నికల అధికారిని వ్యక్తిగతంగా సంప్రదించడం ద్వారా (లేదా) ఆయనకు రాతపూర్వకంగా అభ్యర్థన సమర్పించి అధీకృత వ్యక్తి ద్వారా 24-09-2026న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పొందవచ్చని తెలిపారు.
మరిన్ని వివరాల కోసం ఎన్నికల అధికారి ఫోన్ నంబర్ 9346999 257ను సంప్రదించాలని సూచించారు.
పోలింగ్ కేంద్రంలో గుర్తింపు కోసం సొసైటీ జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డుతో పాటు ఫోటో గుర్తింపునకు సంబంధించిన ఆధారాన్ని సభ్యులు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కోరారు.

## ఆకలి అందరిదీ గ్రూప్ సాయం.

**మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేత.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ గ్రామంలో ఆకలి అందరిదీ గ్రూప్ తరపున ఒక వృద్ధతల్లి ఆరోగ్యం బాగా లేని కొడుకుకు సాయం చేయడం జరిగింది. వృద్ధతల్లి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుండగా, ఆమె కుమారుడు ఆరోగ్య సమస్యలతో కష్టాలు పడుతున్నాడు. కుటుంబం ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉండటంతో, వారి జీవనం అత్యంత కష్టాల్లో ఉంది. ఈ విషయం తెలుసుకున్న ఆకలి అందరిదీ గ్రూప్ సభ్యులు తక్షణమే స్పందించి, వారికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆకలి అందరిదీ గ్రూప్ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులోను మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు గ్రూప్ సభ్యులు తెలిపారు.

## గులాబీమయమైన బోనకల్,హోరెత్తిన భారీ బైక్ ర్యాలీ

**మధిర సెప్టెంబర్ 21(సికె న్యూస్)ప్రతినిధి.**
కాంగ్రెస్ రాజ్యంలో కౌరవ పాలన,బిఆర్ఎస్ హయాంలో స్వర్ణయుగం
బోనకల్ మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన లింగాల కమల్ రాజు
బోనకల్ బీఆర్ఎస్ కార్యాలయం జనతా గ్యారేజ్.. ప్రజల కోసం పనిచేసే పోరాట కేంద్రం :- లింగాల కమల్ రాజు
బోనకల్ బీఆర్ఎస్ నూతన మండల పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంతో బోనకల్ పట్టణం గులాబీమయమైంది. బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన పార్టీ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రావినూతల నుండి బోనకల్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీతో పురవీధులు హోరెత్తాయి.. గులాబీ జెండాలు రెపరెపలాడుతుండగా, పార్టీ నినాదాలతో ప్రధాన వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో లింగాల కమల్ రాజు మాట్లాడుతూ బోనకల్‌లో ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కేవలం పార్టీ కార్యకలాపాలకు పరిమితమైన కార్యాలయం కాదని, ప్రజల కోసం పనిచేసే "జనతా గ్యారేజ్", ప్రజా సమస్యలపై పోరాడే పోరాట కేంద్రంగా ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. ప్రజలు తమ సమస్యలతో ఎప్పుడైనా పార్టీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిపై అవసరమైన పోరాటాలు నిర్వహించేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు"ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలను నయవంచన చేశారని,ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారు అని కమిషన్లతో కాలం గడుపుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజల సమస్యలు, రైతులు, యువత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం మరింత స్పష్టతతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే,తెలంగాణ ప్రజలు కేసీఆర్



నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారు అని కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని కమల్ రాజు అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని, ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బోనకల్ నూతన పార్టీ కార్యాలయం ద్వారా మండలంలోని ప్రతి గ్రామంతో పార్టీకి మరింత బలమైన అనుసంధానం ఏర్పడుతుందని కమల్ రాజు అన్నారు. ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతిసారీ బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల పక్షాన నిలబడతాయని స్పష్టం చేశారు"ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ఉంటాం.. ప్రజలకు అండగా నిలుస్తాం.. అవసరమైతే ప్రజల కోసం రోడ్డెక్కి పోరాటం చేస్తాం" అని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో బోనకల్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లాలూ నాయక్ మృతి లుంబాతాండ గ్రామానికి తీరని లోటు



**హుజూర్నగర్ నియోజకవర్గ యువ నాయకుడు పిల్లుట్ల రఘు**

**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలం పరిధిలో ఉన్నలుంబ తండాలో గుగులోతు లులు నాయక్ పార్థివదేహానికి బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు పిల్లుట్ల రఘు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల, రాంబాబు గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి, మాజీ సర్పంచ్ గుగులోతు జమ్మూ మక్త నాయక్, బాలు నాయక్, శంకర్ నాయక్, నాగేందర్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, సామ్యా నాయక్, చెన్ను నాయక్, బాలాజీ నాయక్, శీను నాయక్, బాబు నాయక్, నాగేశ్వరావు నాయక్, ఆర్. శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారువారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరుకుంటున్నాము అని అన్నారు

## బాల గణేష్ వినాయకుడిని దర్శించి పూజలు జరిపిన మధిర స్విమ్మర్స్

**మధిర సెప్టెంబర్ 21(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర లడక్ బజార్ నందు బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక ఉత్సవాలకు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు అందరూ కలిసి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు జరిపి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరు వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకొని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడు మనపై ఉండాలని ఆ గణనాథుడిని కోరుకున్నారులి
మధిరలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఒక్కరు వీధి వీధిలో గణనాయకుడిని పెట్టుకొని పూజించుకొని ఘనంగా జరుపుకుంటున్నారు లడక్ బజార్ నందు ప్రతి సంవత్సరం బాల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుతున్న బాల్ గణేష్ యూత్ ను భూసా కోటేశ్వరరావు గారు ఆలా ప్రసాద్



ప్రశంసించారు
ఈ సందర్భంగా నిర్వాహకులు కూరపాటి శ్రీనివాస్ (నరేందర్) స్విమ్మింగ్ మిత్రులందరికీ తీర్థ ప్రసాదాలు ఇచ్చినారు ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాసచారి శీలం శ్రీనివాస్ రెడ్డి కస్తాల సతీష్ లింగంపల్లి అప్పారావు కొత్తూరు నరసింహారావు సముద్రాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## మహావీర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- హాజరైన మాజీ ఎంపీపీ జాండగూడెం గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 21 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు లో మహావీర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీపీ జాండగూడెం గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ నాగరాజు చారి, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి నరసింహ,రవీందర్ యాదవ్,భార్గవ్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,వేణుగోపాల్ చారి, కొండారెడ్డి సుమన్,నరసింహ గౌడ్,మహావీర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో నేతాజీ యూత్ క్లబ్ అన్న ప్రసాదంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

- దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- హాజరైన కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ సెప్టెంబర్ 21** అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ రైల్వే స్టేషన్ వద్ద చైతన్య వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన ప్రభు నేతాజీ యూత్ సభ్యులు తుప్పర రవీందర్,గాలిగాని శేఖర్, మహేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి వ్యక్తి దైవ చింతనను అలవర్చుకోవాలన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయి ఇంతకన్నా మానవత్వం, దైవత్వం మరెక్కడ లేదన్నారు. ప్రతి ఒక్కరూ మరొకరికి సహాయపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, నాయకులు ఎర్రవెల్లి నాగరాజు చారి,కర్రోళ్ల సురేందర్, అమడపురం రణధీర్ గౌడ్, చైతన్య యూత్ ప్రెసిడెంట్ కర్రోల్ల లక్ష్మయ్య,సభ్యులు తుప్పర రమేష్,జోగు బాలరాజ్,తుప్పర గణేష్, తుప్పర శంకర్,గాలిగాని వెంకటయ్య,జోగు అంజయ్య,కరోళ్ల రవి,కసిగానీ యాదయ్య,కరాటే నరసింహ,మల్లేష్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావును కలిసి లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందించాలని విజ్ఞప్తి.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో దళిత బంధు పథకం కింద మంజూరైన యూనిట్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు నిధులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావును శాలువాతో ఘనంగా సత్కరించి, చింతకాని మండలంలోని దళిత బంధు లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.
చింతకాని మండలంలో దళిత బంధు పథకం కింద ఇప్పటికే యూనిట్లు మంజూరైనప్పటికీ, కొంతమంది లబ్ధిదారుల యూనిట్లు హోల్డ్‌లో ఉండటం, మరికొందరికి మంజూరైన మొత్తంలో కొంత నిధులు మాత్రమే విడుదలై మిగిలిన మొత్తం పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. దీంతో లబ్ధిదారులు తమ యూనిట్లను పూర్తి చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. కాబట్టి హోల్డ్‌లో ఉన్న యూనిట్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. దళిత బంధు పథకం ద్వారా మంజూరైన నిధులు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందితేనే వారు స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని నాయకులు తెలిపారు. మండలంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ద్వారా పూర్తి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కోరారు. హోల్డ్‌లో ఉన్న నిధులను పరిశీలించి విడుదల చేయడంతో పాటు, సగం నిధులు మాత్రమే అందిన లబ్ధిదారులకు మిగిలిన నిధులను కూడా సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, పాతర్లపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు ఐతం ఆదినారాయణ, సీతంపేట అంబేద్కర్ సంస్థ నిర్వాహకులు అంబేద్కర్ నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రవీంద్రబాబు, నాగేంద్రబాబు, రాంబాబు గుండాల, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- కోత,కుట్టు లేకుండానే దీర్ఘకాలిక వ్యాధుల నివారణ
- ఆయుర్వేద వైద్యం అమ్మ ప్రేమ వంటిది
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత
- మధిరలో ఘనంగా ప్రపంచ ఆయుర్వేద దినోత్సవ పూర్వ వేడుకలు






**మధిర సెప్టెంబర్ 21(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర : మధిర ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం మధిర మున్సిపాలిటీ,ఇల్లందులపాడులో ఆయుర్వేద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ నెల 23న ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం జరగనున్న నేపథ్యంలో ఈ వేడుకలను చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ,నాలుగు వేదాలలో ఒకటైన ఆయుర్వేదం ఎలాంటి కోత, కుట్టు లేకుండానే మానవ శరీరంలోని రుగ్మతలను తొలగించి పరిపూర్ణ దీర్ఘాయుష్షును ప్రసాదిస్తుందని కొనియాడారు. నేడు ప్రపంచ దేశాల నడుమ భారతదేశ కీర్తిప్రతిష్టలు నలుదిశలా వ్యాప్తి చెందడానికి, నాటి నుంచి మనం ఆచరిస్తూ వస్తున్న ఆయుర్వేద సూత్రాలు కూడా ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన ఔషధాలను ఉపయోగించి ఎలాంటి దుష్ప్రభావాలు (సైడ్ ఎఫెక్ట్స్) లేకుండా వైద్యం అందించడంతో పాటు, విరిగిన ఎముకలను సైతం సహజ పద్ధతిలో అతికించడం మన ఆయుర్వేద వైద్య విధానానికి మాత్రమే సాధ్యమని ఆమె వివరించారు. నిజానికి, ఆయుర్వేదం అమ్మ ప్రేమ వంటిది, ఎలాంటి హాని తలపెట్టకుండా, ఒంటికి రోగాలొచ్చినప్పుడు అక్కున చేర్చుకుని నిదానంగా నయం చేస్తుంది. నేడు ప్రపంచ దేశాలన్నీ ఆయుర్వేదం వైపు చూస్తున్నాయని, ఈ నెల 23న జరగనున్న ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఈ ప్రాచీన వైద్య విధానం మరింత విస్తృతంగా ప్రపంచవ్యాప్తం కానుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.వెంకట్‌లాల్, డాక్టర్ పృథ్వీ నాయక్, కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్, కోట డేవిడ్, తాళ్లూరు రాధా కుమార్, కందుల రాంబాబు, ఎస్.డి.అన్సర్, గణేష్ బాబు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు పూర్తిస్థాయిలో నీళ్లు విడుదల చేయాలి 24 గంటలు కరెంటు సరఫరా ఇవ్వాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్**




**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** రైతులకు 24 గంటల కరెంట్ కాదు, కనీసం 16 గంటల కరెంట్ ఇచ్చి ఎండుతున్న వరి పైరును కాపాడండిరైతుల సమస్యల పరిష్కారం లో రాష్ట్ర సర్కారు అవలంబిస్తున్న విధానం సరైనది కాదు.సాగర్ ఆయకట్టు పరిధిలో ఎండిపోతున్న పంట పొలాల గురించి పట్టించుకునే నాదుడే లేకుండా అయిందు.కనీసం మండలం లోని అన్ని చెరువులను సాగర్ నీటితో నింపని దుస్థితి.కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి సాగర్ నీటి విడుదల విషయంలో ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం స్పష్టత గాని సమయ పాలన గానీ లేకపోవడం రైతుల విషయంలో ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనము చెరువులను నింపుతామని చెప్పిన ప్రభుత్వం మండలంలోని రెండు మూడు గ్రామాల చెర్వులు తప్ప ఏ చెరువును నింపలేదు.సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, నాగార్జునసాగర్ లో 535 అడుగుల నీటిమట్టం ఉండి కూడా పంటలు ఎండిపోవడం బాధాకరం అని,ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు రైతులకు కంట కన్నీరు తెప్పిస్తోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మండల కేంద్రం లో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడమ కాలువకు నీటిని విడుదల చేస్తున్నారనే విషయం తప్ప, ఆ నీరు ఎప్పుడు వస్తుందో,ఏ మేజర్ కు వస్తుందో,ఎప్పుడు పోతుందో కూడా తెలియని అయోమయ పరిస్థితి ఉన్నదని దానికి ఒక టైం టేబుల్ లేదని ఇష్టం వచ్చినప్పుడు వచ్చి,ఇష్టం వచ్చినప్పుడు పోతుందని, రైతులకు వారిచ్చే నీరు తూము ముందు ఉన్న రైతుల పొలాలకే సరిపోతుందని,

కాల్వ చివరి భూముల రైతుల పరిస్థితి ఏమిటి అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ నాణ్యమైనది ఇస్తామని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే కూడా రైతులకు ఇబ్బంది లేకుండా కరెంటు ఇస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉన్నదని రోజుకు కనీసం 8, 9 గంటల కరెంటు కూడా ఇవ్వటం లేదనిఆ ఇచ్చే కరెంటు కూడా ఎన్నిసార్లు వస్తుందో ఎన్నిసార్లు పోతుందో తెలియటం లేదని పట్టిన మడే పట్టి కిందికి నీళ్లు దిగటం లేదని రోజుకు 24 గంటలు కాదు కనీసం కరెంటు 16 గంటలైనా కరెంట్ ఇస్తే తప్ప వేసిన పంటలు దక్కవని, కరెంట్ ఇవ్వకుంటే రైతులు నట్టేట మునగక తప్పదని ఆయన అన్నారుఇప్పటికైనా సాగర్ నీటి విషయంలో ఒక స్పష్టత తీసుకువచ్చి సరియైన ప్రకటన చేసి ఆరుతడులు ఇవ్వాలని, అలాగే కనీసం విద్యుత్తు 16 గంటలైనా ఇచ్చి రైతులు వేసుకున్న పంటలను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# స్వయం ఉపాధితోనే..యువత ఆర్థిక ఎదుగుదల సాధ్యం

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- మిస్టర్ చెఫ్ హోటల్ ప్రారంభోత్సవం
- ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 21 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పట్టణంలోని మహ బూబ్ నగర్ రోడ్డులో జ్ఞానేశ్వర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ చెఫ్ హోటల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి .యువత ఆర్థికంగా, ఎదగాలని,అదేవిధంగా,వ్యాపారమే,సరైన,మార్గమని,వినియోగ దారుల అభిరుచులకు తగినట్టు నాణ్యమైన రుచికరమైన ఆహార,పదార్థాలు,అందించి,వినియోగదారుల,మెప్పును,పొంద—లని,హోటల్,యాజమాన్యానికి,సూచిస్తూహోటల్,,ప్రారంభోత్సవసందర్భంగా,వారికిశుభాకాంక్షలు,తెలియజేశారు .ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, పాలమాకుల చెన్నయ్య,మాజీ,సర్పంచ్, తాంద్రవిష్ణువర్ధన్,రెడ్డి,యువనాయకులు దినేష్ సాగర్, అన్వారి రాజు,శివ చారి,గోపాల్ గౌడ్,హోటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దదగడలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**అన్నదాన దాతలు గోవుల లక్ష్మి వెంకటస్వామి**


**అన్నదాన దాతలు గోవుల అనుష రాజు అక్షిత రిషిక**


**శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక యువక బృందం ఆధ్వర్యంలో నిర్వహణ**

**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:** చిన్నంబావి మండల కేంద్రంలో పెద్దదగడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక యువక బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజలందరూ ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరై స్వామివారి ప్రసాదంగా అన్నదానం స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గోవుల లక్ష్మి వెంకటస్వామి, గోవుల అనూష రాజు, అక్షిత, రిషిక దాతలుగా వ్యవహరిస్తున్నారు. భక్తులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువక బృందం సభ్యులు పిలుపునిచ్చారు. భక్తి భావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి అన్నదానం స్వీకరించి దాతలను, నిర్వాహకులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమల వెంకటేశ్వర్లు దంపతులు, కంటే చిన్న నరసింహ, గోవుల రాజు, పెరుమల కురుమూర్తి, పెరుమల పెద్ద కురుమూర్తి, పెరుమల చెన్నకేశవులు, పూసలపాటి బాలచంద్రయ్య, పూసలపాటి కురుమూర్తి, పూసలపాటి ప్రణవ్ కుమార్, పూసలపాటి విగ్నేష్, కంటే శివకృష్ణ, కంటే ఓం ప్రకాష్, కాలనీ ప్రజలు గ్రామ ప్రజలు శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక యువక బృందం సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఇంటి పన్ను వసూళ్లలో గందరగోళం?




**పాత బకాయిల పేరుతో మళ్లీ వసూళ్లు చేస్తున్నారంటూ గ్రామస్తుల ఆరోపణ**

**ఇప్పటికే పన్ను చెల్లించి రశీదులు పొందినా మళ్లీ డిమాండ్ చేస్తున్నారని ఆవేదన**

**సికె న్యూస్ । మెదక్ జిల్లా ప్రతినిధి** కొల్చారం మండలం, వరిగుంతం: గ్రామ పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్ల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. 2024--25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును ఇప్పటికే చెల్లించి రశీదులు పొందినప్పటికీ, 2026--27లో పాత బకాయిల పేరుతో మళ్లీ పన్ను చెల్లించాలని కోరుతున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

రశీదులు ఉన్నా మళ్లీ పన్ను ఎందుకు?

గతంలో తాము ఇంటి పన్నులు చెల్లించి అధికారిక రశీదులు పొందామని గ్రామస్తులు చెబుతున్నారు. అయినప్పటికీ, పాత బకాయిలు ఉన్నాయంటూ మళ్లీ చెల్లించాలని కోరడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే చెల్లించిన పన్నులను బకాయిలుగా ఎలా చూపిస్తున్నారో అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

సమగ్ర విచారణ జరపాలి

పాత బకాయిల పేరుతో ఎంతమంది గ్రామస్తుల నుంచి వసూళ్లు చేశారు? పన్నుల రికార్డుల్లో ఏమైనా తప్పులు జరిగాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీ పన్నుల రికార్డులు, గతంలో జారీ చేసిన రశీదులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు.

ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి, పంచాయతీ కార్యదర్శి నిర్వహిస్తున్న పన్నుల రికార్డులను పరిశీలించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. విచారణలో అక్రమాలు లేదా తప్పులు జరిగినట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఖమ్మం జిల్లా నూతన స్వేరో కమిటీ ఏర్పాటు

**స్వేరో నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాకు నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు**

**స్వేరో నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఖమ్మం జిల్లా ఇన్చార్జి చిలకబత్తిని వీరయ్య తెలిపారు.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈ నెల 25వ తేదీ, శుక్రవారం ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమంలో నూతన జిల్లా కమిటీని అధికారికంగా ప్రకటించి, నూతన బాధ్యతలు చేపట్టనున్న సభ్యులకు బాధ్యతలు అప్పగించనున్నారు.

సమాజంలో విద్య, సమానత్వం, సామాజిక చైతన్యం, యువత అభివృద్ధి వంటి అంశాలపై మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు నూతన కమిటీ కృషి చేయనుంది. జిల్లాలోని స్వేరోస్‌ను మరింత సమన్వయం చేస్తూ, స్వేరో లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సీనియర్ స్వేరో నాయకులు,స్వేరో ప్రతినిధులు, సభ్యులు, విద్యార్థులు, యువత మరియు స్వేరోస్ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్ ఆకస్మిక మరణం తీరని లోటు ,,,పారుపల్లి విజయకుమార్





**మధిర సెప్టెంబర్ 21(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర మండలం మల్లారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్ ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ అన్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుంప వెంకటేశ్వరరెడ్డి, మువ్వా వెంకయ్యబాబు, షేక్ జాకీర్ హుస్సేన్, గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కరివేద రాంబాబు, మచ్చా రంగరావు, షేక్ పీరసాహెబ్,అల్లాడి గోపాల్ కరివేద శ్రీకాంత్, కొంగర పుల్లారావు తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అన్నదానం ప్రారంభోత్సవం చేస్తున్న మండల సబ్ ఇన్స్పెక్టర్

**మండలసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్**



**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న కల్మలచెరువు గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహం ముందు ద్వారకా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రులలో భాగంగా గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గరిడేపల్లి ఎస్సై బత్తినిశ్రీకాంత్ గౌడ్ మరియు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు జెల్లా సత్యనారాయణ పాశం అరుణ అమరా రెడ్డి మూలగొండ్ల రవీందర్ రెడ్డి బొల్లగానే వెంకన్న గౌడ్ శీతల తండా సర్పంచ్ లఘుపతి రాజు రైస్ మిల్ యాజమాన్యం ద్వారకా యూత్ కమిటీ సభ్యులు పి శరత్చంద్ర జయంత్ నాని రాకేష్ నవీన్ ప్రసాద్ రాంబాబు సంతోష్ అశోక్ మహేష్ గౌడ్ మరియు ఉప సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్స్ మాజీ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి.

- పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ.
- 26 ఫిర్యాదుల స్వీకరణ.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



**సికె.న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్ :**పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ గారి వద్దకు జిల్లా నలుమూలల నుండి 26 ఫిర్యాదుదారులు విచ్చేసి నేరుగా తమ సమస్యలను తెలియజేశారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ నేరుగా పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించినప్పుడు బాధితులలో పోలీసుల పట్ల గౌరవం నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులు అందజేసిన వారిలో భూ ఆక్రమణలు, కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, వివిధ కేసుల పట్ల ఉన్న సమస్యలు బాధితులు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరి సమస్యను క్షుణంగా విశ్లేషించి నిజమైన బాధ్యతనికి న్యాయం చేకూర్చడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన, గంజాయి, గుడుంబా, మదకద్రవ్యాలపై ఎలాంటి సమాచారం ఉన్న నేరుగా జిల్లా ఎస్పీ గారిచే నిర్వహించబడుతున్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల సమాచారం ఉన్న తెలియజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్:** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను విన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, పరస్పర సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు.

ప్రజావాణిలో ప్రధానంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఆసరా పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు.

వికలాంగులకు కోటా కంటే అధికంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడంతో పాటు ప్లంబింగ్, నీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను సత్వరం పరిష్కరించినందుకు హ్యాండిక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలెక్టర్ రాజర్షి షాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, డీఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, డీఆర్‌డీఏ అధికారి రవీందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు



- నిమజ్జనోత్సవాలకు గ్రామస్తులు సహకరించాలి....పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.చిన్న నర్సింహులు
- పెద్ద చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, సెప్టెంబర్ 21:**వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు గ్రామస్తులు ప్రతి ఒక్కరూ సహకరించాలని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.చిన్న నర్సింహులు కోరారు.నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా భక్తులు,మండపాల నిర్వాహకులు పోలీస్, గ్రామపంచాయతీ సూచనలు పాటించాలని ఆయన సూచించారు.ఈ మేరకు సోమవారం పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్‌వర్ధన్‌తో కలిసి సర్పంచ్ డివై.చిన్న నర్సింహులు వినాయక నిమజ్జనం నిర్వహించే పెద్ద చెరువు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.నిమజ్జనానికి వచ్చే భక్తులు,వినాయక మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.

**పెద్ద చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు**

ఈ సందర్భంగా సర్పంచ్ డివై.చిన్న నర్సింహులు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తరపున పెద్ద చెరువు వద్ద నిమజ్జనానికి అనువైన స్థలాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు.నిమజ్జన కార్యక్రమాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో క్రేన్ సౌకర్యం, విద్యుత్ లైట్లు,తాగునీటి వసతి వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని,పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు.ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి నిమజ్జనోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని సూచించారు.

**అధికారులు అందుబాటులో ఉండాలి**

వినాయక నిమజ్జనోత్సవాల నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖల అధికారులు,గ్రామస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించినట్లు సర్పంచ్ తెలిపారు.నిమజ్జన ప్రదేశంలో భద్రత,విద్యుత్, తాగునీరు,పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు.ప్రజల సహకారంతో వినాయక నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకుందామని సర్పంచ్ డివై.చిన్న నర్సింహులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డివై.ప్రసాద్,పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్,పెద్దేముల్ గ్రామ పెద్దలు పెంద్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా,మహమ్మద్ శుబ్లీ, కుమ్మరి సాయిలు,గ్రామ పంచాయతీ కారోబార్ నర్సిరెడ్డి,యువకులు అబ్దుల్లా, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమండవ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషకాహార మాసోత్సవాలు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని చిన్నమండవ గ్రామంలో సర్పంచ్ పర్చ రామచంద్ర రావు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ సమతుల్య ఆహారంతో ఆరోగ్యకరమైన జీవనం పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా చేర్చాలని సూచించారు. చిన్నారుల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్చ రామచంద్రరావు మాట్లాడుతూ స్థానిక ఎరువులతో పెరటి తోట పెంచుకొని ఆకుకూరలు, కూరగాయ పండించుకొని తినాలని వివరించారు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారాటీ అందిస్తున్న పౌష్టికాహారం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

పోషకాహారంపై అవగాహన కార్యక్రమంలి పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించి, వాటి ప్రయోజనాలను వివరించారు. పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఫుడ్ ప్రదర్శన అన్నప్రసాన్న కార్యక్రమం, అక్షరాభ్యాసనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ మెంబర్స్ గుండ్ల బేబీ రాణి , గుండ్ల భద్రమ్మ ప్రాథమిక పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం భూక్యా కిషన్, అంగన్వాడీ టీచర్స్ నిర్మల, జ్యోతి ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు పిల్లల తల్లులు పాల్గొన్నారు



## పెద్దదగడలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- అన్నదాన దాతలు గోవుల లక్ష్మి వెంకటస్వామి
- అన్నదాన దాతలు గోవుల అనుష రాజు అక్షిత రిషిక
- శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక యువక బృందం ఆధ్వర్యంలో నిర్వహణ



**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:** చిన్నంబావి మండల కేంద్రంలో పెద్దదగడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక యువక బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజలందరూ ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరై స్వామివారి ప్రసాదంగా అన్నదానం స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గోవుల లక్ష్మి వెంకటస్వామి, గోవుల అనూష రాజు, అక్షిత, రిషిక దాతలుగా వ్యవహరిస్తున్నారు. భక్తులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువక బృందం సభ్యులు పిలుపునిచ్చారు. భక్తి భావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి అన్నదానం స్వీకరించి దాతలను, నిర్వాహకులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమల వెంకటేశ్వర్లు దంపతులు, కంటే చిన్న నరసింహ, గోవుల రాజు, పెరుమల కురుమూర్తి, పెరుమల పెద్ద కురుమూర్తి, పెరుమల చెన్నకేశవులు, పూసలపాటి బాలచంద్రయ్య, పూసలపాటి కురుమూర్తి, పూసలపాటి ప్రణవ్ కుమార్, పూసలపాటి విగ్నేష్, కంటే శివకృష్ణ, కంటే ఓం ప్రకాష్, కాలనీ ప్రజలు గ్రామ ప్రజలు శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక యువక బృందం సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## ప్రజాసేవలో నేటి తరానికి స్ఫూర్తిదాయకం కొండా లక్ష్మణ్ బాపూజీ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి
- పద్మశాలి సంఘం, కాంగ్రెస్ పార్టీ మరియు జేఏసీ ఆధ్వర్యంలో నివాళులు



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కే న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 21:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన కీలక పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన ఆయన త్యాగం, నిబద్ధత, ప్రజాసేవ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, షాద్ నగర్ తాలూకా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్, హెల్త్ మోటివేటర్ జక్కుల శ్రీనివాస్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, వి.రామారావు, మందారం నరసింహులు, ట్రెజరర్ గోర్ల రాము, జంగయ్య, బాలస్వామి, బి.నర్సింలు లతో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, ముబారక్, దర్శన్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్, జమాల్పూర్ చందు,ఖదీర్, హాజిపల్లి సర్పంచ్ కుమార్, వార్డు మెంబర్ విష్ణు, నవీన్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

## 14వ బ్లాక్ హనుమాన్ వినాయకుని పూజలో పాల్గొన్న ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కుర్మే మహేందర్



**సికె.న్యూస్.బోథ్:**బోథ్ పట్టణంలోని మైసమ్మ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ మరియు టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గిరీష్, ఎక్స్ ఎంపీటీసీ షేక్, నాయకులు రహిమోద్దీన్, పోశెట్టి సంతోష్ రాజుతో పాటు మైసమ్మ కాలనీ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## రేపల్లెవాడ లో డీజే నిర్వాహకుడిపై కేసు నమోదు

**గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో ప్రజలకు సూచనలు చేసిన ఎస్ ఐ జి నరేష్.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**సెప్టెంబర్ 21:చింతకాని మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డీజే సౌండ్‌ను చింతకాని పోలీసులు సీజ్ చేసి ఒకరిపైకేసు నమోదు చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా అనుమతులు లేకుండా డీజే నిర్వహించడం చట్టవిరుద్ధమని చింతకాని సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ తెలిపారు.

# నిఘానేత్రంలోకి పెద్దేముల్ గ్రామం

- గ్రామ భద్రత కోసం కెమెరాలు అందించిన చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి
- ప్రధాన కూడళ్లపై నిరంతర నిఘా
- అసాంఘిక కార్యకలాపాల కట్టడికి నిఘానేత్రాలు
- సేవా గుణాన్ని అభినందించిన తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి
- నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం: సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



**సికే న్యూస్ పెద్దేముల్, సెప్టెంబర్ 21:** గ్రామ ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని తాండూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో యువ నాయకుడు చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి అందజేసిన 24 సీసీ కెమెరాలను సోమవారం సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,పోలీసు అధికారులు, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. పెద్దేముల్ గ్రామ పంచాయతీ పరిధిలో 8 సీసీ కెమెరాలు, పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 16 కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవం అనంతరం మొత్తం 24 కెమెరాలు అందుబాటులోకి వచ్చి నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి.గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాలు,ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రదేశాలను పర్యవేక్షించేలా కెమెరాలను ఏర్పాటు చేశారు.

**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**

ఈ సందర్భంగా తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.....సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలోని ప్రధాన ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచే అవకాశం ఏర్పడిందన్నారు. నేరాలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నప్పుడు నిందితులను గుర్తించేందుకు కెమెరాల్లో నమోదయ్యే దృశ్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.కేసుల దర్యాప్తులో అవసరమైన ఆధారాలను సేకరించేందుకు సీసీ కెమెరాల ఫుటేజీ కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు అవాంఛనీయ ఘటనలను ముందుగానే నిరోధించేందుకు నిఘా వ్యవస్థ ఉపయోగపడుతుందని సీఐ అన్నారు.గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.పోలీసుల నిఘాకు ప్రజల సహకారం తోడైతే గ్రామంలో శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా కాపాడవచ్చని తెలిపారు.

**పెద్దేముల్ గ్రామ ప్రజల భద్రతే నా లక్ష్యం**

పెద్దేముల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ..... గ్రామ ప్రజలకు మరింత భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో పెద్దేముల్ గ్రామంలో 24 సీసీ కెమెరాల ఏర్పాటుకు తాను ముందుకు వచ్చినట్లు తెలిపారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని అన్నారు.నేరాల నియంత్రణతో పాటు ఏదైనా ఘటన జరిగినప్పుడు పోలీసుల దర్యాప్తునకు అవసరమైన ఆధారాలు అందుబాటులో ఉండేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రజల భద్రత, గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులోనూ తనవంతుగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి తెలిపారు.

**ఘనంగా సన్మానం**

పెద్దేముల్ మండల కేంద్రంలో 24 సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన యువ నాయకుడు చిట్టెపు రాఘవేందర్‌రెడ్డిని తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు.అలాగే కార్యక్రమంలో పాల్గొన్న తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ ఎం.ప్రశాంత్‌వర్ధన్, సర్పంచ్ డివై.చిన్న నర్సింహులు,ఉపసర్పంచ్ డివై.ప్రసాద్, సీసీ కెమెరాల టెక్నీషియన్ మహేందర్, పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్పలను చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై. చిన్న నర్సింహులు, ఉపసర్పంచ్ డివై. ప్రసాద్, పెద్దేముల్ ఎస్ఐ ఎం. ప్రశాంత్ వర్ధన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప,వార్డు సభ్యులు రొంపల్లి మల్లప్ప, ఎర్ర వెంకట్, పంచాయతీ కారోబార్ పూరుగుర్తి నర్సిరెడ్డి, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజె వైద్యశిబిరం విజయవంతం

- శిబిరాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి
- ఇలాంటి క్యాంపులు జర్నలిస్టులకు చాలా అవసరం: ఎమ్‌డి ఖాదర్‌బాబా
- ప్రెస్ క్లబ్ కృషి.అభినందనీయం: కె.రాం నారాయణ



**సి కే న్యూస్.ఖమ్మం, సెప్టెంబర్ 21 :** టియూడబ్ల్యూజె(ఐజెయూ) ఖమ్మం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఖమ్మంలోని యశోద క్లీనిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం.డి ఖాదర్‌బాబాతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిపిఆర్ఓ ఎం.ఏ గౌస్, టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రారంభం అనంతరం అదనపు కలెక్టర్ పరీక్షలు చేయించుకున్నారు. అనేక ఒత్తిడుల మధ్య పని చేస్తున్న జర్నలిస్టులకు ఇలాంటి వైద్య శిబిరాలు అవసరమని అభిప్రాయపడ్డారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం.డి ఖాదర్‌బాబా మాట్లాడుతూ అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతూ వాటి పరిష్కారానికి కారణవుతున్న జర్నలిస్టుల తమ పని బాధ్యతల్లో పడి ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని, ఇలాంటి శిబిరాలు నిర్వహించడం ద్వారా ఎంతో ప్రయోజనం ఉందని పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె, బోన్ పరీక్షలు, ఈసిజి, షుగర్, ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించారు. యశోద హాస్పటల్ సోమాజిగూడ వైద్యులు డాక్టర్ శ్రీ హర్ష జిఆర్ , డాక్టర్ మురళీ, డాక్టర్ కీర్తి కృష్ణ వైద్యసేవలందించారు. జర్నలిస్టు కుటుంబ సభ్యులు విరివిగా పాల్గొని ఉచిత వైద్యసేవలు పొందారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎం.భూపాల్, యూనియన్ రాష్ట్ర నాయుకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మోహిద్దీన్, పసుపులేటి సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, కోశాధికారి పిన్ని సత్యనారాయణ, నగర కమిటీ కోశాధికారి ఏలూరి వేణు, పలువురు జిల్లా, నగర, ప్రెస్‌క్లబ్ నాయకులతో పాటు యశోద క్లీనిక్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు



**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు....తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి**

**నిమజ్జనోత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు**

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, సెప్టెంబర్ 21:** పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాల్లో నేడు(మంగళవారం) నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూచించారు.నిమజ్జన కార్యక్రమాల్లో ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు.సోమవారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ఎస్ఐ ఎం. ప్రశాంత్ వర్ధన్ ఆధ్వర్యంలో మండల పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,వినాయక మండపాల నిర్వాహకులతో నిర్వహించిన శాంతి సమావేశంలో సీఐ మాట్లాడారు.నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రతి ఒక్కరూ పోలీస్‌శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు**

మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే వినాయక నిమజ్జన కార్యక్రమాలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.శోభాయాత్రలు సజావుగా జరిగేలా అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు.

**డీజేలకు అనుమతి లేదు**

వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు నిర్వహిస్తే సంబంధిత మండపాల నిర్వాహకులు,డీజే ఆపరేటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇప్పటికే తాండూరు సర్కిల్ పరిధిలోని నాలుగు పోలీస్‌స్టేషన్ల పరిధిలో డీజే ఆపరేటర్లపై 13 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

**పోలీసులకు సహకరించాలి**

వినాయక నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ సూచించారు.శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.నిబంధనలు పాటిస్తూ నిమజ్జనోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులు,మాజీ ఎంపీటీసీ విద్యాసాగర్,గ్రామ పెద్దలు పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, మహమ్మద్ షుబ్లీ, చిట్టెపు రాఘవేందర్ రెడ్డి,బోయిని నర్సింహులు,మాజీ వార్డు సభ్యుడు డబ్బుల నర్సింహులు,కుమ్మరి సాయిలు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం



- గత పాలకమండలి అనుభవాలతో అభివృద్ధికి బాటలు
- అసైన్డ్ భూముల రైతులకు రుణాల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం
- ఇతర గ్రామాల రైతులకు రుణ సదుపాయాలపై సమాలోచనలు
- చెరుకు రైతుల కోసం షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తాం
- పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో
- తట్టేపల్లి సొసైటీ నూతన చైర్మన్ పి.మహిపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండమీదిపల్లి జగన్

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, సెప్టెంబర్ 21:** రైతుల సహాయ సహకారాలతో, సొసైటీ పాలకమండలి సభ్యుల సమన్వయంతో తట్టేపల్లి సహకార సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తట్టేపల్లి సొసైటీ నూతన చైర్మన్ పి.మహిపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండమీదిపల్లి జగన్ లు అన్నారు. ప్రభుత్వం 2026 ఆగస్టు 11న విడుదల చేసిన జీవో నంబర్ 492 ప్రకారం నూతనంగా నియమితులైన తట్టేపల్లి సొసైటీ పాలకమండలి సభ్యులు సోమవారం సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధికారులు,మాజీ పాలకమండలి సభ్యుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా తట్టేపల్లి సొసైటీ నూతన చైర్మన్ పి.మహిపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండమీదిపల్లి జగన్ లు మాట్లాడుతూ..

గత పాలకమండలి సభ్యుల సలహాలు, అనుభవాలను పరిగణనలోకి తీసుకుంటూ రైతుల సమన్వయంతో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.2012 నుంచి మాజీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి సొసైటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని,అప్పట్లో సుమారు రూ.2 కోట్లుగా ఉన్న సొసైటీ టర్నోవర్‌ను ప్రస్తుతం రూ.26 కోట్లకు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న రూ.26 కోట్ల టర్నోవర్‌ను భవిష్యత్తులో రూ.50 కోట్లకు పెంచే లక్ష్యంతో పాలకమండలి సభ్యులందరూ సమిష్టిగా పనిచేస్తామని అన్నారు.సొసైటీ పరిధిలోని రైతులకే కాకుండా అవసరమైన విధంగా ఇతర గ్రామాల రైతులకు కూడా రుణ సదుపాయాలు అందించే అంశంపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలిపారు.

**రాజకీయాలకు అతీతంగా రైతులకు సేవ**

రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేస్తామని నూతన పాలకమండలి సభ్యులు అన్నారు.రైతులకు అవసరమైన రుణాలు,వ్యవసాయ సంబంధిత సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సొసైటీని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.తట్టేపల్లి సొసైటీ పరిధిలో చెరుకు సాగు చేసే రైతులు అధికంగా ఉన్నందున వారి వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.అదేవిధంగా అసైన్డ్ భూములకు కూడా రుణాలు అందించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత మేరకు రైతులకు ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని తెలిపారు.

**ఎమ్మెల్యే, మాజీ చైర్మన్‌కు కృతజ్ఞతలు**

తట్టేపల్లి సొసైటీకి నూతనంగా పాలకమండలిని నియమించినందుకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, మాజీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డికి నూతన పాలకమండలి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సొసైటీ అభివృద్ధికి గత పాలకమండలి అందించిన సహకారాన్ని కొనసాగిస్తూ, వారి అనుభవాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొన్నారు.

**నిబంధనల ప్రకారం బాధ్యతల స్వీకరణ**

తట్టేపల్లి సొసైటీ సీఈవో రాజమౌళి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాజీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నూతన చైర్మన్ పి.మహిపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ బండమీదిపల్లి జగన్,పాలకమండలి సభ్యులు(డైరెక్టర్లు)గా నియమింపబడిన రాయిగళ్ల ఆనందం, రాములమ్మ,రాథోడ్ గోపాల్, బస్వరాజ్ గౌడ్, నేనావత్ శివరాం, మూడావత్ రాంశెట్టి, బాయికాడి హనుమంతు, హాలీమా బేగం, యఖూబ్ అలీ, పిట్ల పండరీ, వడ్డే మహేష్ కుమార్ లచే పదవీ బాధ్యతలు స్వీకరింపజేశారు.అనంతరం నూతన పాలకమండలి సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాయకులు, అభిమానులు, బంధువులు, స్నేహితులు నూతన పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తట్టేపల్లి గ్రామ సర్పంచ్ నారాయణగౌడ్, మాజీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ చిట్లపల్లి అంజయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం,మాజీ ఎంపీటీసీ శంకర్,ఎన్.ఎల్లారెడ్డి, పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా,ఎండి.రియాజ్,యువ నాయకుడు తట్టేపల్లి కే.నర్సింహులు, అడికిచెర్ల వెంకట్ రెడ్డి,జోగు హనుమంతు,యువ నాయకులు సాబేర్,సోహెల్,విద్యాకర్,హర్షవర్ధన్ రెడ్డి,శ్రావణ్ కుమార్,భగవాన్,కుమ్మరి సాయిలు,రాథోడ్ సంజు నాయక్, స్థానిక నాయకులు డీలర్ అంజయ్య, రహీం,నాగులపల్లి సర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు శేఖర్,తట్టేపల్లి సొసైటీ సిబ్బంది సీఈఓ రాజమౌళి,రాములు, జగదీష్, మల్లేశం,మాజీ పాలకమండలి సభ్యులు,గ్రామ పెద్దలు, రైతులు,ఆయా గ్రామాల నాయకులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని గ్రామపంచాయతీ ఆఫీసులో 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని, సెప్టెంబర్ 21:తెలంగాణ ప్రభుత్వం, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకునిలిచింతకాని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లికిలారు మనోహర్ బాబులి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లికోల ఉమారాణి, వార్డు సభ్యులు వేముల కొండలరావు , పొనుగోటి బాబు (వఞ-జవ్రాఖీ),చింతకాని మండల వైద్యాధికారి లిలిడాక్టర్ అల్తాఫ్, మండల ఆయుర్వేద వైద్యాధికారి లిలిడాక్టర్ ఎం. శ్రీదేవి జనూ లిలిదేవా, ఆయుర్వేద ఫార్మసిస్ట్ బి. శ్రీనివాస్, ఘాచీవీలు లిలిహేమలత, సునీల్ కుమార్‌లి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై తగిన సలహాలు అందించారు. అవసరమైన వారికి ఆయుర్వేద వైద్య సేవలు, మందులు అందించారు. ఆయుర్వేద వైద్య



విధానం ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు శిబిరాన్ని నిర్వహించిన ఆయుష్ శాఖ వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులను పలువురు అభినందించారు.